# "శర్వాణి" అనువాద కథల పోటీ

## సూచనలు, నిబంధనలు :

- పోటీకి అందిన కథలు అన్నింటినీ న్యాయనిర్ణేతలందరూ, స్వయంగా, విధిగా చదువుతారు. వివిధ స్థాయిల్లో వడపోతలు ఉండవు.
- అనువాదాలు భారతీయ భాషలకు మాత్రమే పరిమితం.
- అనువాదాలు మూలరచన జరిగిన భాషలోంచి మాత్రమే అయి ఉండాలి.
- కథలు వీలయినంతవరకూ సమకాలీన సమాజ పరిస్థితులకు అద్దం పట్టేవిగా ఉండాలి.
- అనువాదానికి మూల రచయితల అనుమతి పత్రం తప్పనిసరి.
- ఇంతకు పూర్వం తెలుగులోకి అనువదింపబడని కథల అనువాదాలు మాత్రమే పంపాలి. మరే పత్రిక పరిశీలనలో లేదన్న హామీపత్రం జతచేయాలి.
- పేజికి ఒకవైపునే స్పష్టమైన చేతి వ్రాతతో కానీ టైపు చేసి కానీ పంపించాలి. నిడివిపై ఎలాంటి పరిమితులూ లేవు.
- పోటీలో నెగ్గని, సాధారణ ప్రచురణకు స్వీకరింపబడని, కథలను త్రిప్పి పంపడానికి తగినంత పోస్టేజి అంటించిన స్వంత చిరునామాగల కవరును జతచేయాలి.
- బహుమతుల నిర్ణయంపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు.
- పోటీ ఫలితాలు దీపావళి 'రచన'లో ప్రచురింపడతాయి.

### బహుమతుల వివరాలు

| | |
|---|---|
| మూలకథా రచయితలకు | : రు. 500/- చొప్పున |
| ప్రథమ బహుమతి | : రు. 3,000/- |
| ద్వితీయ బహుమతి | : రు. 2,000/- |
| రెండు ప్రోత్సాహక బహుమతులు | : రు. 1,000/- చొప్పున |

కథలు పంపాల్సిన చిరునామా:

**'శర్వాణి' అనువాద కథల పోటీ**

రచన ఇంటింటి పత్రిక

1-9-280/3, విద్యానగర్, హైదరాబాద్ - 500 044.

**కథలు అందాల్సిన చివరి తేదీ : 31 జూలై 2007**

సంపుటి : 7
సంచిక : 3
జూన్ : 2007

# రచన
ఇంటింటిపత్రిక

175

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **వివక్ష** చిత్రకారుడు : **వి. గోపాలకృష్ణ**



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*



సంపాదకీయం..... 5

## కథలు

కొండవాగులో బంతి - మూలా సుబ్రహ్మణ్యం 24
ఆవాక్కయ్యారా? - సోమంచి ఉషారాణి 30
కాగల క్రౌర్యం - పి. స్వర్ణకుమారి 39
ఆకాశానికి గుంజలు - శారద 45
కథాపీఠం కథ :: పాపం! పనివారు -వడలి మల్లిఖార్జునరావు 74
కథాప్రహేళిక కథ :: మోహం - పాశం - వాసికోటి జానకిరాం 78
మనలో మనిషి - శాంతి ప్రభాకర్ 85

## సీరియల్ రచనలు

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర 14
కలలు కాజేయకు... - శ్రీఉదయిని 34
గ్లేషియర్ - డా॥ మంధా భానుమతి 57
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 91

## ప్రత్యేక రచన

కరోడ్‌పతి మన ఆరుద్ర - డా॥ తాతిరాజు వేణుగోపాల్ 12

## శీర్షికలు

ఉత్తర రచన 6
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 7
పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి
సాహితీ వైద్యం - వసుంధర 49
రచనాసమీక్ష 95

## విశేష రచన

గర్భకవిత్వం - జె.కె. మోహనరావు 67

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు




**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్

1-2-559/సి, మొదటి అంతస్థు,

నల్లకుంట, హైదరాబాద్-44

ఫోన్: 27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***




తెలుగు పాఠకులకు 'అప్పడాల కర్ర' కార్టూన్లు కొన్ని దశాబ్దాలుగా పరిచయమే! వాటితో విసుగెత్తి పోతున్నాం అనేవారు కోకొల్లలు.

గత దశాబ్ది కాలంలో తద్భిన్నంగా 'స్త్రీలపై వివక్ష' గురించిన చర్చలు, కథలు, కవితలు వెల్లువగా వస్తూ ఉన్నాయి. వాటికే స్త్రీవాద రచనలన్న ముద్ర కూడా పడింది.

పురుషుల వల్ల హింస పొందే స్త్రీలు ఎంతమంది ఉన్నారో అంతకు మించి స్త్రీల వల్ల హింసింపబడే పురుషులూ అంతేమంది ఉన్నారు. హింస శారీరకమే కానక్కరలేదు – మౌనంతోనూ హింసించే మహిళల గురించి మనలో చాలామందికి తెలుసు.

బలవంతులు : బలహీనులు – ఈ వర్గీకరణ మనుషుల్లోనే కాదు జంతువుల్లోనూ ఉంది. ఇది సృష్టి ధర్మం. ఎవరూ కాదనలేనిది, విస్మరించలేనిది.

కార్టూనిస్టు వి.గోపాలకృష్ణగారు 'స్త్రీలపై వివక్ష' పై గీసిన కొన్ని కార్టూన్లు ఈ సంచికలో చూడగలరు. కార్టూనిస్టు గీసినవి కాబట్టి నవ్వు రావాలన్న రూలేం లేదు గదా! ఈ చిత్రాలలో వ్యథ, బాధ తొంగి చూస్తుంటాయి. ఇవి కొందరిలోనైనా సవ్యమైన ఆలోచన కలిగిస్తే చిత్రకారుని లక్ష్యం నెరవేరినట్లే!

**175**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




'రచన' పదమూడేళ్ళుగా (1993), పైగా క్రమం తప్పక చదువుతున్న అభిమాన పాఠకుడిని. తొలివారంలో అందుకొని, మరో రెండు వారాలలో పూర్తి చేసి, నా ఇంటి లైబ్రరీ సొరుగులో దాచే అలవాటు ఉంచుకొన్న వాడిని. దేవరకొండలో నేనొక్కడినే కొన్ని సాహిత్య పత్రికలు చందా ద్వారా తెప్పించుకొనేవాడిని. ఇది నిజం!

*– కె. వసంతకుమార్ (దేవరకొండ)*

తినగ తినగ వేము తియ్యనుండు,ఎంత నిజమో తినగ తినగ తీపి మొహము మొత్తు కూడా అంతే నిజం. ఒకేసారి 200 పేజీలతో, బోలెడు కథలతో 'రచన' వచ్చేసరికి అన్ని ఒకేసారి చదవడం కష్టమే! 98వ పేజీలో కార్టూనిస్టుకి "కడివెడంత గుమ్మడి కత్తి పీటకు లోకువ" అన్న సామెత తెలియదా! 140 పేజీలో కార్టూన్ కనీసం ఊహించటానికైనా సాధ్యమా? వ్యాసాలు, కథల గురించి విడివిడిగా చెప్పేబదులు ఒకే వాక్యం–" ఆలస్యంగా వచ్చినా ఆకట్టుకుంది"

*– కె.రామారావు (హైదరాబాద్)*

"రాబందు" కథ మొదట్లో "తప్పుకి శిక్ష పడాలంటారు కాని మనిషికి తప్పే శిక్ష" అంటూ వసుంధరగారు రాశారు. తప్పులు చేస్తున్న మొదట్లో ఆత్మసాక్షి అనేది ఒకటి ఉండి శిక్షిస్తుంది. కాని రాటు తేలిన తరువాత తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు.

*– కె.రామారావు (హైదరాబాద్)*

మీరు పంపిన 'బాపు బొమ్మల కథలు' గ్రంథం చేరింది. నేను వృత్తిరీత్యా ఆలస్యంగా ఇంటికి చేరి మొన్ననే పుస్తకాన్ని చూశాను. బాపుగారు గొప్ప ఆర్టిస్టు, చేయి తిరిగిన చిత్రకారుడు లాంటి మామూలుగా అందరి మనసులో వుండేలాంటి భావనతో వున్న నాకు ఈ పుస్తకం చూస్తుంటే అంత చిన్న పదాలతో ఆయనను భావించినందుకు సిగ్గుపడ్డాను. హిమాలయాల వంటి వారి ప్రతిభాపాటవాల్ని ఓ చిన్న అద్దంలో మీరు చూపించడం జరిగింది. కానీ అదే మాకు కురుక్షేత్రంలో అర్జునుడు శ్రీకృష్ణుడి విశ్వ రూపం చూసినట్లయింది.

ఎన్నో శ్రమదమాదులకోర్చి మీరు ప్రచురించడం ఇలాంటి ఆలోచన మీకు రావడం మా అదృష్టం. మీకు నా కృతజ్ఞతలు. అభినందనలు. బాపు–ముళ్ళపూడి లాంటి వారిని తెలుగువారిగా పుట్టించినందుకు భగవంతుడికి గూడా కృతజ్ఞతలు తెలుపుకోవడం కన్నా మనం చేయగలిగింది ఏమీ లేదు. వారికి మరో వందేళ్ళు ఆయుష్షు ప్రసాదించమని ఆ సర్వాంతర్యామిని ప్రార్థిస్తూ...

*– కళాధర్ (గుంతకల్లు)*

నా పేరు వాలి హిరణ్మయీదేవి. ఆగస్టు 06 సంచికలో ప్రచురింపబడిన నా కథ "స్థితప్రజ్ఞత"ని కథాపురస్కారానికి ఎంపిక చేసిన వారందరికి నా కృతజ్ఞతాభివందనాలు. ఇలాంటి ప్రోత్సాహమే మాలాంటి వారి వెన్ను తట్టడం. ఈ వార్త ఎంత ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందో మాటల్లో చెప్పలేను. 'రచన' తన సాహితీ జగత్తులో మరెన్నో ఇలాంటి పురస్కారాలని సాటి రచయిత(త్రు)లకు అందజేయగలదని ఆశిస్తూ..

నమస్కారాలతో...

*– వాలి హిరణ్మయీదేవి*
*(హైదరాబాద్)*

మీ ఊళ్లో
రచన
దొరకడం లేదా?
తరణోపాయం?
చందాదారులుగా
చేరడమే!

మే 'రచన' సంచికలో శ్రీమదాంజనేయ శతకం... చాలా బాగుంది. శ్రీ బాలిగారి బొమ్మలు – పేజీల్లో మీరు కంపోజ్ చేసిన రీతి చాలా చక్కగా, ఆహ్లాదంగా ఉంది. ఇందుకు... మీకు మా హృదయపూర్వక అభినందనలు!

అలాగే... ఎ. అన్నపూర్ణగారి "రేపటి కోడలు" కథ చాలా బావుంది.

విద్యావంతురాలైన (నేటి) రేపటి (కోడలు) స్త్రీ మనస్తత్వం బాగా చెప్పారు. ప్రతి స్త్రీకి ఇంత గొప్ప ఆలోచనాశక్తి, వ్యక్తిత్వం ఉంటే... మంచి.. ఇల్లు, సమాజం ఏర్పడుతుంది. పురుషుల్లో మార్పు వస్తుంది. తప్పదు. రచయిత్రిగార్కి అభినందనలు!

*– వి. గోపాలకృష్ణ, (హైదరాబాద్)*

యడ్లపాడు గ్రామంలో ద్వివిధ రూపాల్లో విలసిల్లే శ్రీమద్వీరాంజనేయ ముఖచిత్రంతో వెలువడిన 'రచన' తాజాసంచిక బాగుంది. అలాగే, యడ్లపాటి వెంకట సుబ్బారావు విరచిత శ్రీమదాంజనేయ శతకము (1935 సంవత్సరం) ఎన్నో రోజులకు చూచినట్లయింది. సచిత్ర ఆంజనేయ స్వామి చిత్రాలను హనుమజ్జయంతి సందర్భంగా చూచి తరించాము. కార్టూన్లు బాగుంటున్నాయి. ఇంగువ కట్టిన రాఘవయ్య కథ బాగుంది. లోపలి పేజీలకు రంగులు పులమండి. పాత చింతకాయ పచ్చడి ఎంత రుచియైన కొత్త చింతకాయ తగినంత పచ్చిమిరపకాయ, ఉప్పు వేస్తే అద్భుతంగా ఉంటుంది. నెయ్యి వేస్తే. అదే లాగున మలుపు తిరుగుతున్న హైటెక్కు సమాజానికీ. అనుగుణంగా, మనము శతాంశమైనా మారాలండీ మూడు ప్రశ్నలకు ఒకే సమాధానం శీర్షిక ఏదండి..

*– వాస్తు రామచంద్ర (నెల్లూరు)*

## మూడు ప్రశ్నలు ఒకే సమాధానం



**175**

**ముగింపు తేదీ : 10.7.2007**

కూర్పరి : డి.జె. కుమారి
(బరంపురం)

1. ఒక ప్రముఖ గాయని ఇంటి పేరు???
2. ఒక పట్టణం పేరు కూడా ఇదే మరి???
3. ఒక ప్రసిద్ధ కవిగారి ఇంటి పేరు కూడా ఇదే???

పై మూడు ప్రశ్నలకి కలిపి ఒకే సమాధానం రాసి పంపండి.
కూపను జతచేయడం మరువకండి!!!

171వ సంచికలోని ప్రశ్నలు:

1. పేద ప్రజల న్యాయవాది?
2. ...... ప్రేమ మనిషి?
3. ఇల్లు రాసి పోయాడు?

సమాధానం : రాచకొండ విశ్వనాథశాస్త్రి

విజేతలు: రాగతి రత్నారామరాజు (విశాఖపట్టణం), కె. సుధాదేవి (చీరాల)

గమనిక: ఈసారి విజేతలు కాని విజేతల పేర్లు ప్రకటించాలనుకుంటే అందుకు రెండు పేజీలు కేటాయించాల్సి వచ్చింది. ఆ కారణంగా వారి పేర్లు ప్రకటించడం సాధ్యం కాలేదు.

**అయితే -**

రాచకొండ విశ్వనాథశాస్త్రిగార్ని తెలిసినవారు ఇందరుండడం ఆనందదాయకం! - హర్షణీయం!

**ఈ సందర్భంగా ఒక వార్త -**

కొందరు అభిమానులు రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి సమగ్ర సాహిత్యం - ఒక్కసారిగా - వెలువరించే ప్రయత్నంలో తలమునకలై ఉన్నారు. శాస్త్రిగారి పుట్టిన రోజు (జూలై 30)న ఆ బృహత్ గ్రంథాన్ని విడుదల చేయాలనే సంకల్పంతో ఉన్నారు.

**మరయితే -**

ఇంతమంది రావిశాస్త్రిగారి అభిమానుల్లో వారి సమగ్ర సాహిత్యాన్ని సొంతం చేసుకునే వారెందరన్నది చిన్న బేతాళ ప్రశ్న!

- సంపాదకుడు

**అందరికీ అభినందనలు!**

## రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

ఆరుద్ర గారి తొమ్మిదవ వర్ధంతి (జూన్ నాలుగు) సందర్భంగా....

# కరోడ్ పతి మన ఆరుద్ర




**సి**నీ రంగంలో 'కౌన్ బనే గా కరోడ్ పతి' అన్న ప్రశ్నగానీ వేస్తే ఠక్కున ఏదో ఒక నిర్మాత పేరు చెబితే పప్పులో కాలేసినట్లే. కవి ఆరుద్ర అసలు సిసలు కోటీశ్వరుడు. ఇప్పుడు లేని ఆరుద్ర తన ఆస్థిగా మనకు ఎప్పటివో కొన్ని కోట్లు మిగిల్చారు. అంటే... ఆయన రాసిన సినీగీతాల 'ఇనపప్పెట్టె' తెరిస్తే ఒక్కో 'కోటి' ఇన కిరణంలా జిగేల్ మంటుంది. ఆ రుద్రుడు (పెద్ద జట బదులు బారెడు గెడ్డం, అంతే తేడా) కచ్చితంగా 'పాటల కోటీశ్వరుడు'!

ఆ ***'కోటి'*** ఒక్కొక్కటీ (లేదా బుడుగు భాషలో ఒక్కోటీ) పరిశీలిద్దాం...

1957 లో అప్పటి తెలుగు 'ఎమ్ ఎల్ ఏ' వల్ల భాగ్యనగర జనాభా లెక్క తొలిసారిగా తెలిసింది. ఆరుద్ర కలంలో 'ఇదేనండి ఇదేనండి *భాగ్యనగరం'* అనే పల్లవికి అనుపల్లవిగా 'మూడు కోట్ల ఆంధ్రులకు ముఖ్యపట్టణం' అనే పంక్తి వెలసింది. అలా బహుశః ఆరుద్ర తన ***'కోటి'*** కి తొలి పడగెత్తించారు. 1960లో మరో 'దేవాంతకుడు' వచ్చి ఈ ఉత్తరాంధ్ర రాష్ట్ర భక్తుణ్ని ఉత్తమ దైవ భక్తుడిగా మార్చాలనుకున్నాడేమో, సరే లెమ్మని ఆరుద్ర '*శ్రిత జనపాల, శ్రీలోల*' అనే పాట కూర్చి '*తపముల జేసెడి దానవ* ***కోటి****కి, విపరీతముగా వరముల నొసగిన'* అద్దేవుని ఎద్దేవా చేయక మానలేదు. ఇలా ఉండగా 1961లో ఈయన దైవభక్తిని నమ్ముకున్న 'బావామరదళ్లు' తమ 'చక్కని పాపను ఇక్కడుంచారు.' అంతే! నెల్లూరు నుంచి సింహాచలం వరకూ ఉన్న '*ము****క్కోటి*** *దేవతలు ఒక్కటైనారు'* కదా అని ఆరుద్ర ముచ్చట పడ్డారు.

తీరా తన వంతు 1963లో రానే వచ్చింది. ముగ్గురు 'చదువుకున్న అమ్మాయిలు' '*నీకో తోడు కావాలి నాకో నీడ కావాలి'* అని ఒక్కొక్కరే వెంటపడి సతాయిస్తుంటే '*తల్లీ దయచేయి,* ***కోటి*** *దండాలు'* అని తప్పించుకున్నారు. అదే 1963లో 'ఈడూ జోడు' కుదిరే సరికి '*ఇదేమి లాహిరీ ఇదేమి గారడీ'* అంటూ ఆనందంలో తేలిపోతూ 'కోరుకున్న చిన్నదాని నవ్వు – ***కోటి కోటి*** పరిమళాల పువ్వు' గా ఆస్వాదించారు ఆరుద్ర.

1965 ట్రిక్‌ల రవికాంత్ చక్కని సీసా సృష్టించి అందులో అభిమన్యు ఉత్తరలను చూపిస్తే, ఆ వింత లోకం చూసి 'అదిగో నవలోకం వెలసే మన కోసం' అని వారిచేత పలికించారు ఆరుద్ర. అందులోనే 'ఫలించే **కోటి** మురిపాలు, ముద్దులు' వారికి. అంతే కాదు, 'చూచి వలచి చెంతకు పిలచిన ఆ 'వీరాభిమన్యు' ఒడిలో సురిగి బిత్తరపోతూ ఉత్తర '**కోటి** *సుఖముల శిఖరము నైతి'* అని అనుకున్నట్టు ఊహించారు ఆరుద్ర.

1967లో ఒక '*మంచి కుటుంబం'* వారు పెళ్లి చూపుల తంతు ఏర్పాటు చేస్తే అప్పుడు వీణ ఎలాగూ ఉంటుంది కాబట్టి '*మనసే అందాల బృందావనం, వేణు మాధవుని పేరే మధురామృతం'* అనండని చెప్పి ఆరు వేల భామల కొంటె కృష్ణుణ్ని ఆట పట్టిస్తూ '**కోటి** *మరులందు సుధలందు తనియించునే వాడు'* అని ముక్తాయింపు పలికారు ఆరుద్ర. అలాంటి పెళ్లిచూపులే మరో 'ఆడపడుచు'కు వస్తే ఆమె '*మది తుళ్లి తుళ్లి ఎగిరింది'* అని గ్రహించి ఆరుద్ర ఆమె ఊహలకి రెక్కలిచ్చి ఊయల లూపి 'రెండు నిమిషాలలో ***కోటి*** పులకింతలై' నిండు మదిలోన తన కాబోయే వాడి రూపు నెలకొన్నట్టు, అది ఆమె స్నేహితురాండ్రకు చెప్పుకున్నట్టు చెప్పారు. కంటికీ, మదికీ ఉన్న తేడా చూశారా!

1969లో ఇటువంటి ఏ పెళ్లిచూపులతోనూ సంబంధం లేని ఓ 'మహాబలుడు' తనదైన శైలిలో '*ఏమే ఒప్పుల కుప్పా నిను ప్రేమిస్తే అది తప్పా?'* అని నిలదీస్తుంటే, మహాబలుడు కాబట్టి

డా॥ తాతిరాజు వేణుగోపాల్




వాడికి బాహుబలం ఎక్కువే ఉండవచ్చని తోచి '**కోటి** బాహువుల బంధించ నీవే' అనికాక వేరేలా వాడి అభ్యర్థన ఉండబోదని తేల్చారు ఆరుద్ర.

రామ, రామ! ఈ యువకుల లోకం మారుతోంది అని ఆరుద్ర నిట్టూరుస్తుంటే 1972లో '*బాల భారతం*' ఎదురొచ్చింది. అంతకు ముందెప్పుడో తమ గురువు శ్రీశ్రీ '*మనుష్యుడిల మహానుభావుడే*' అన్నట్లు విన్న ఆరుద్ర తన ధోరణిలో '*మానవుడే మహనీయుడు*' అని మకుటం చేర్చి '*జీవ**కోటి** సర్వములో శ్రేష్టతముడు మానవుడే*' అన్న తిరుగులేని నిజాన్ని చాటి చెప్పారు. అయితే అటువంటి మహనీయుడైన మానవుడు ఒక్క శ్రీరాముడేనేమో! 1973లో '*మీనా*' అనే భేదాల్లేని శ్రీరామ భక్తిలో ఉన్న అమిత శక్తికి అబ్బురపడి విష్ణు సహస్ర నామాలున్నట్టు '*శ్రీరామ నామాలు శత**కోటి***' అని సంఖ్యను పెంచారు. పెండమే కాక '*ఒక్కొక్క పేరు బహు తీపి*' అని తియ్యదనాన్నీ పంచారు. అవును, నిజమే కదా! అంతకు ముందు ఆ వేణుమాధవుడి పేరే మధురామృతమన్నారుగా!

సీతమ్మ వంటి ఇల్లాలు ఇంటి ముంగిట '*ముత్యాల ముగ్గు*' (1975) పెడితే '*బాపురే*, అది ఎంత '*రమణీయం*! అందుకే ఆరుద్ర '*ముత్యమంత పసుపు*' ఆమె కందించి '*గోపు మాలక్ష్మికి **కోటి** దండాలు*' సమర్పించుకున్నారు. అదే సమయంలో బాపు '*శ్రీరామంజనేయ యుద్ధం*' ప్రకటిస్తే ఈ యుగానికి రాముణ్ని ఆహ్వానించాలని ఆరుద్ర '*మేలుకో శ్రీరామ మేలుకో*' అంటూ '*ముని **కోటి**, సుర **కోటి** ముని వాకిటను చేరి నిను కొలువ నిలిచేరు*' లేవయ్యా అంటూ రాముణ్ని వేడుకున్నారు. '*దానవ **కోటి** ప్రసన్నుడు*' గా శ్రితజనపాలకుణ్ని తప్పు పట్టినందుకు నొచ్చుకొని '*శ్రీకరమౌ శ్రీరామ నామం*' అని మెచ్చుకున్నారు. ఇంకా ఈ నామం ఎటువంటిదంటే '***కోటి** తపస్సుల విలువ ఒక్క నామం*'! 1976లో బాపు '*సీతాకల్యాణం*' జరిపించాలనుకున్నారు. శ్రీరామ '*చంద్రుడు*' అయినా సూర్యవంశానికి చెందినవాడు. అటువంటి వాడు కళ్యాణ సమయాన ఎలా ఆసన్నమవ్వాలీ... '*శత**కోటి** రవితేజము, మితిమించు హరితేజము, ఆశ్రిత **కోటి** సురభూజము, క్షితికైనదే*




*పయనము*' అన్నట్టుగా నట! అంతేకాదు, ఆతని ఆగమనంలో '*హరి తోటి కదలంగ సుర**కోటి** నుతియించెన*'ట! '***కోటి** కన్నుల తోటి కొలను చూసింద*'ట! '***కోటి** గొంతుల తోటి పులుగు పాడింద*'ట! ఒకరిది రేఖా చిత్రాల సృష్టి! ఒకరిది పద చిత్రాల దృష్టి!

రామరాజ్యం కోసం పోరాడే ప్రతి మానవుడూ మహనీయుడే. అలా 1983లో '*ఆంధ్రకేసరి*' గర్జనలు ఎగువ విశాఖ సముద్ర తీరం నుంచి దిగువ చెన్నై సముద్ర తీరం వరకూ విన్పిస్తుంటే మధ్యలో '*వేదంలా ఘోషించే గోదారి*' గలగలలు ఉవ్వెత్తున లేవటం గమనించారు ఆరుద్ర. కాని, అంతలోనే, అయ్యో, '*కొట్టుకు పోయినవి **కోటి** లింగాలు*' అని బాధ! పోనీ, '*మిగిలెనొకడు వీరేశలింగం, చాలు!*'

అటువంటి మహానుభావుల కోసం, మానవుల కోసం అన్వేషిస్తూ కాలప్రవాహంలో '*ప్రాప్తమున్న తీరానికి పడవ సాగిపోతుం*'టుంది, వారు మిగిల్చిన అభిమాన '*ధనమేరా అన్నిటికి మూలం*' అన్న పాటల కోటీశ్వరుడు ఆరుద్ర!

ఈ '*ఇనప్పెట్టె*' నుంచి ఏదైనా '***కోటి***' జారిపోయి ఉంటే వెదికి

(*మిగతా భాగం పత్రికలో చదవండి*)



# పాపం పనివారు

కథాపీఠం

> *దోపిడి అన్ని వర్గాల్లోనూ ఉంది. అందుకే కొందరు పాపం - పనివారు. కొందరు పాపం పనివారు!* — వసుంధర

**మా** ముగ్గురు పిల్లలు ఒకరి తరువాత ఒకరు పాఠశాల చదువులు పూర్తి చేసుకొని కళాశాలలో చేరుతున్న కాలంలో మా ఇంట్లో జయ పనిచేస్తూ ఉండేది. అది తన భర్త, ఇద్దరు పిల్లలతో మా కాలనీ బయట వున్న పెద్ద బస్తీలో వుండేది. ఈ 'స్లమ్'లో వుండే వారు సాధారణంగా ఇంటి పనులు, కూలి పనులు, చిరు వుద్యోగాలు చేసుకుని బ్రతుకు తుండేవారు. పిల్లలు పనిచేసి సంపాదన చేయగలిగే వయసు వచ్చేవరకు, సమీపంలో వున్న ప్రభుత్వ పాఠశాలలకు తప్పకుండా పంపేవారు. ఎందుకంటే చదువొచ్చినా రాకపోయినా మధ్యాహ్న భోజనానికి ఏర్పాటు అయిపోతుంది. అదీ కాక పిల్లలు బడికి పోయిన పిదప, తలుపు గడియ పెట్టి పెద్దలు ఎటైనా పోవచ్చు. పిల్లల బాధ్యత అంతా ఉపాధ్యాయులు తమపైన వేసుకుని నానా తంటాలు పడతారు. వీరికి ఇంటి వద్ద ఎటువంటి శిక్షణ వుండదు. చదువు, సంస్కారం అంతా పాఠశాలలోనే. అన్నిటికీ ఆ టీచర్లే బాధ్యులు.

ఇక జయ అంటే మా ఆవిడకి చాలా ఇష్టం. ఎందుకంటే పనిచేస్తున్నంతసేపూ నోరు ముయ్యకుండా వడ, వడ ముచ్చటలు చెప్తూ వుండేది. తను పనిచేసే ఇళ్ళల్లోని వింతలు, విశేషాలు ప్రసారణ చేస్తూ వుం టుంది. వీటిలో నలభై శాతం అతిశయో క్తులు, అబద్ధాలు అనవచ్చు. ఫలాన వారి ఇంట్లో మొగవాడే వంట చేసి, బట్టలు వుతు కుతాడని, ఫలాన వారి అమ్మాయి ఏ హోట ల్‌లోనో పనిచేసి రాత్రి బాగా పొద్దుపోయి, కారులో తిరిగి వస్తుందని, ఫలానా వారు యాభై లక్షల ఇల్లు, పది లక్షల కారు కొన్నారని, ఒక ఇంట్లో వియ్యపురాలు ఎప్పుడూ వియ్యంకుడి ఇంట్లోనే తిష్ఠ వేసి వుంటుందని, ఏవో కబుర్లు చెపుతూ వుండేది. అసలు రాత్రి ఆలస్యంగా ఒచ్చే అమ్మాయి, ఏదో కాల్‌సెంటర్‌లో షిఫ్ట్ డ్యూటీ చేస్తూ వుండేది. జయ ఇవన్నీ తనకు తోచినట్లుగా అర్థం/అపార్థం చేసుకొనేది. పైగా తన వామపక్ష ధోరణిలో, డబ్బుండే వాళ్ళు ఏం చేసినా చెల్లుతుందని ఒక విసురు. ఈ మాటల్లో తనకు కూడ పనికి వచ్చేటటువంటివి కూర్చేది. ఎవరో ఇంటి వారు దీపావళికి ఖరీదైన చీరె ఇచ్చారట. ఇంకేవరో ఎక్కడికో విహారానికి వెడుతూ తనను కూడా తీసుకొని వెళుతున్నారట. అంటే తను రెండు రోజులు పనికి రాదని మనం అర్థం చేసుకోవాలి. పండుగకు మేము కూడా మంచి చీరె పెట్టాలన్న మాట. ఒకనాడు జయ చిన్న కూతురు, శాలు (శాలిని) మా ఇంటికి వొచ్చి, చేతులు మూతులు అన్నీ తిప్పేస్తూ, మా ఆవిడకు హడావిడిగా ఏదో చెప్పేస్తోంది. జబ్బుతో వున్న అమ్మమ్మ వూరినించి రాత్రి ఒచ్చిం దట. ఆమెను వెంటనే ఆసుపత్రిలో చేర్చి వుపచారం చేయించాలట. అందుచేత వాళ్ళమ్మ పనికి రాదు. ఒక వేయి రూపా యలు కావాలి. మా ఆవిడ, చాలా సాను భూతితో వింటోంది. నేను యధాలాపంగా కిటికీ నుంచి వీధిలోకి చూసాను. వీధి కొసలో జయ, వాళ్ళమ్మ బాగా ముస్తాబయి మాట్లాడుకుంటూ నిలబడి, శాలు రాక కోసం ఎదురు చూస్తున్నారు. మా ఆవిడను పిలిచి చూపెట్టాను. ఇదివరకూ పని ఎగ్గొటినప్పుడల్లా అది చెప్పే సాకులు, సంజాయిషీలూ నమ్మతరంగాలేకపోయినా, ఈసారి మాత్రం నిజం బయటపడక తప్పలేదు.

జయ పెద్ద కూతురు కొంచెం తెలివైనది. దానికి సర్కారి పాఠశాలలో చెప్పే చదువు కొద్దిగా అబ్బి కొంచెం బాగానే మార్కులు వొచ్చేవి. అందువల్ల దాని అభిప్రాయంలో స్కూలు పూర్తి చేసిన తరువాత ప్రభుత్వ వుద్యోగం ఎలాగైనా దొరుకుతుంది. కాబట్టి తను ఎటువంటి చాకిరీ ఇంటగానీ, బయట గాని చేయరాదు. అమ్మకు ఇంటి పనిలో ఏమాత్రం సహాయం చేసేది కాదు. వీధి కుళాయి నుంచి ఒక బిందె నీరు కూడా తెచ్చేది కాదు. చిన్నది శాలుకు చదువు అబ్బకపోయినా, మెత్తని తల్లి చాటు బిడ్డ. నాజూకుగా, తెల్లగా పొడుగుగా వుండేది. శాలును జయ మా ఇంటికి తనతోపాటు అపుడపుడూ తీసుకొని వచ్చేది. మా పిల్లలు, తాము వాడిన గుడ్డలు, పుస్తకాలు, తినే వస్తువులు దానికి ఇచ్చేవారు. మా ఇల్లు అది బడికి వెళ్ళే త్రోవలోనే వుంది కనుక, బడికి పోతూ వస్తూ మా ఇంటికి వస్తే, దానికి చదువులో సహాయం చేస్తామన్నారు.

వదలి మల్లికార్జున రావు

ఆవిధంగా శాలిని మా ఇంటికి వొస్తూ పోతూ వుండేది. ఇలా ఒక ఫది రోజులు పోయినాక, నెమ్మది నెమ్మదిగా జయ మా ఇంటికి పనికి రావడం మానేసి, కూతురినే చేయగలిగినంత పని చేసి రమ్మనమనేది. ఆ విధంగా పిల్ల చదువు పాడుచేసి, బాల కార్మికత్వం మా మీద ఆపాదించింది. ఇక



# స్మృతి

## కిడాంబి రఘునాథ్ గారిని గురించి నాల్గు మాటలు



ఎప్పుడూ ఏదో చేయాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తూ అందరూ తనవారే అనుకునే మనిషి రఘునాథ్.

"మనం ఏదైనా చేయాలనే పట్టుదల ఉంటే సాధించగలం" అనే ధీమా గల స్వభావం అతనిది. ఏ సమయంలో ఎవరికి, ఏ సహాయం కావాలన్నా ముందుకుఱికే రఘునాథ్ 59 సంవత్సరాలకే తన భార్య, కూతురు, అల్లుడు, మనవణ్ణి తీరని వేదనకు గురిచేసి ఇహలోకాన్ని వదిలిపెట్టారు (అక్టోబర్ 25, 2003).

రఘునాథ్ జూన్ 4, 1944లో వనపర్తి అనే చిన్న గ్రామంలో కిడాంబి నరసింహాచార్లు, అంబుజమ్మ గారలకు జన్మించి, హైదరాబాద్‌లో 1964లో ఎం.ఎస్‌సి ఫిజిక్స్ చేసి, కాన్పూర్ ఐఐటిలో మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎం.టెక్. పూర్తి చేశారు. అమెరికాలో పిహెచ్.డి. చేసి సోలార్ ఎనర్జీ ఫీల్డ్‌లో పనిచేసి, ఇండియాతో పాటు సుమారు నలభై దేశాలకు సోలార్ ఎనర్జీ ఎక్విప్‌మెంట్ సప్లై చేసి వ్యాపారం చేశారు.

తెలుగు భాషన్నా, సాహిత్యమన్నా విపరీతమైన మమకారం. 1984లో అమెరికాలో 'తెలుగుజ్యోతి' పత్రికకు లైఫ్‌టైమ్ ఎడిటర్‌గా నియమితులై పత్రికను సుమారుగా 20 సంవత్సరాలు ధారావాహికంగా నడిపారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాభివృద్ధి కొరకు ఎంతోపాటు పడి, వివిధ రంగాలలో నిష్ణాతులైన కళాకారులని ఇండియా నుండి పిలిపించి వారి కార్యక్రమాల్ని విజయవంతంగా ఏర్పాటుచేశారు.

హైదరాబాద్‌లో వేగేశ్న పద్మావతి హేండీకేఫ్డ్ సంస్థ యొక్క వ్యవస్థాపనకు ఎన్నో విధాలుగా కృషి చేసి, చేయూతనిచ్చిన దాత రఘునాథ్.

ఇంకా ఎన్నో చేయాలని ప్రణాళికలు వేసుకొని దైవమొక రకంగా తలచగా వెళ్ళిపోయిన ఆయన స్మృత్యర్థం 'రచన'లో జూన్, జులై, ఆగస్టు నెలల్లో ప్రచురింపబడే కథలకు పురస్కారం అందజేయాలనే ఈ చిన్న ఆలోచనను అమలులో పెట్టారు - ఆయన భార్య ప్రభ రఘునాథ్, కూతురు ఉష కిడాంబి, అల్లుడు శ్యాం పెరంగూర్.

చేసేది లేక దానిని పనిలోనుంచి తొలగించవలసి వచ్చింది.

ఆ బస్తీలో రాజా అనబడే ఈ కుటుంబ యజమాని అంటే శ్రీమతి జయగారి భర్త గురించి చెప్పవలసి ఉంది. అతను ప్రస్తుతం నిరుద్యోగి. కానీ మూయబడిన బట్టల మిల్లులో పనిచేసి కార్మిక నాయకత్వం వల్ల గడించిన అనుభవం బాగా ఉపయోగించుకుని డబ్బులు చేసుకొనేవాడు. ఆ బస్తీ వాళ్ళందరికి 'రాజూభాయి' తలలో నాలిక. మన దేశంలో నిలదొక్కుకున్న ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీక. ఈ ప్రజాస్వామ్యం పుణ్యమా అంటూ వూర్లో ఎప్పుడూ ఏదో ఒక రకమైన సభలు, ఎన్నికలు జరుగుతూనే వుంటాయి. అన్ని రాజకీయ పక్షాలకు రాజు ఒక ఔట్ స్టాండింగ్ ఏజంట్. సభలకు, ఊరేగింపులకు, ఉత్సవాలకు కావలసిన జనాన్ని పోగు చేసిన బస్తీ నుంచి తీసుకొని పోవడం అతని పని. అతనికి గుత్తదారుగా ఇచ్చిన డబ్బులో సగం పంచి పెట్టి సగం జేబులో వేసుకొనే వాడు. ఇక మా ప్రాంతంలోనే ఎన్నికలు జరిగితే, ఆ దంపతులు ప్రజాస్వామ్యానికి చేసే సేవ ఇంతా అంతా కాదు. సభలకు, ప్రచారానికి, వూరేగింపులకు జనాన్ని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




మీ ఊళ్లో
దొరకడం లేదా?
తరణోపాయం?
చందాదారులుగా
చేరడమే!



బాల
(1945-1959)
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500

# లోకమెరిగిన 'బాల'

## బాల (1945 59)

## విహంగ వీక్షణ సంపుటి




మనిషి జీవితంలో మహత్తరమూ, అదృష్టమూ, నిర్దుష్టమూ అనిపించే ప్రాథమికదశ బాల్యం. బాధ్యతలకూ, రాగద్వేషాలకూ అతీతంగా- తర్కంకంటే ఆహ్లాదమే ప్రధానంగా- ఆటపాటలకే జీవితాన్నంకితం చేయాలనుకునే ఈ విభిన్నదశలో మనిషి ఆస్వాదించే సంగీత, సాహిత్య, లలిత కళాసారం ప్రకృతి అంత సహజమైనది. ఆ సహజత్వానికి అనుగుణమౌతూనే మానసిక వికాసానికి దారితీసే బాలసాహిత్యానికి తొలి పత్రికా రూపం 'బాల' పిల్లల మాస పత్రిక. రేడియో అన్నయ్య, అక్కయ్యలుగా సుప్రసిద్ధులైన పుణ్యదంపతులు న్యాయపతి రాఘవరావు, కామేశ్వరిల సంపాదకత్వంలో అసామాన్యంగా రూపుదిద్దుకున్న ఈ పత్రిక 1945 ఆగస్టులో ప్రారంభమై 1959 సెప్టెంబరు వరకూ కొనసాగింది. 'బాల' ప్రభావాన్నెరిగిన నేటి పౌరులందరూ రేపటి పౌరులకు అటువంటి పత్రిక లేదే అని వాపోతూంటారు. ఆ లోటు తీర్చడానికి నాటి 'బాల' పాఠకులు శాయి (రచన పత్రికా సంపాదకులు) సర్వకాలీనమైన 'బాల'ను సమకాలీనులకు ప్రదర్శించడానికి చేసిన ప్రయోజనాత్మక ప్రయోగమే బాల (1945-59) విహంగ వీక్షణ సంపుటి. బాలన్నయ్య, బాలక్కయ్యలకు ఘన నివాళితో ఆరంభమై- ముళ్ళపూడి వెంకట రమణ, జె.వి. కామేశ్వరి, శాయిల ముందుమాటలు శృతిచేయగా- లోకమెరుగని బాలలకై లోకమెరిగిన 'బాల' పలికిన ఈ సుస్వరాల సంపుటిలో ప్రస్తావించబడిన- స్వతంత్రదినం, గాంధీజీ అస్తమయం, తెలుగువారి తొలి తెలుగు ఆస్థానకవిగా చెళ్ళపిళ్ళ వారి నియామకం, వారి నిర్యాణం అనంతరం ఆ స్థానంలో శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారి నియామకం, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం (డిసెంబరు 15, 1952), ఆంధ్రరాష్ట్రం ఆవిర్భావం, విశాలాంధ్రకై తెలుగువారి కలలు (పేజీ 954), బాలానందం వారపత్రిక ప్రారంభం (1956 ఏప్రిల్), ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం, బాల నిర్వహణ మద్రాసు నుంచి హైదరాబాదుకు తరలింపు (1957 జనవరి), టంగుటూరి ప్రకాశం పంతులు అస్తమయం (జూన్ 20, 1957), బాలకు అనాదరణ ఆరంభం (1958 జనవరి- జూన్ బాల రాలేదు, 1959 సెప్టెంబరు బాల చివరి సంచిక) వగైరా విశేషాలు- నడుస్తున్న చరిత్రలా భద్రపర్చబడ్డాయి. ప్రత్యేకరాష్ట్రం కోసం తెలుగువారి ఆక్రందన, హిందూముస్లింల సఖ్యతకై అందరి ఆవేదన- అంతర్లీనమైన ఈ సంపుటిలోని ఇతర ఫీచర్సులో- రాము-సోము, సరళ-విరళ మంచి చెడులను సూటిగా బోధిస్తాయి; లటుకు-చిటుకు, ప్రశ్నలూ-జవాబులూ సమకాలీన సమస్యలను వ్యంగ్యంగా విశ్లేషిస్తూ చమత్కారంగా ప్రదర్శిస్తాయి. ఒకే వాక్యంలో కథ, ఒకే గీతలో బొమ్మ, అతుకు బొతుకుల కథ, 'క' భాష, క్షమాపణ ఉత్తరం, ముగ్గులు, బొమ్మలకు కోచింగు, బొమ్మలతో తమాషాలు, అంకెలతో గారడీలు, కదంబం పాటలు, గబగబ చదవండి- వగైరాలు బాలల నాలోచింపజేస్తూ సృజనాత్మతకు దోహదం చేస్తాయి. నేటి మిమిక్రీ కళాకారులు తరచుగా ఉపయోగించే 'అగ్గిపెట్టె చూడ' అన్న వేమన పారడీ పద్యం, నేడు ఈ మెయిల్లో వాడే ఇంగ్లీసు అక్షరాల తెలుగు- 'బాల'లోనే తొలుత కనపడ్డాయి. ఇంకా బాలల్లో శాస్త్రి జ్ఞానాన్నీ, శాస్త్రీయ దృక్పథాన్నీ పెంపొందింపజేసే రచనలు, సమాచారం అడుగడుగునా తటస్థపడతాయి. 'కాళ్ళాగజ్జీ కంకాళమ్మా' పాటలో కాళ్ళగజ్జికి మందును వెదికే ప్రయత్నం, అమెరికాలో వైట్‌హౌసు కట్టడానికైన ఖర్చు వివరణలతో కొత్త రాజధాని




**బాల**

**విహంగ వీక్షణ సంపుటి**

1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల : రు. 558/- (పోస్టేజి ఉచితం)

ప్రచురణ: వాహిని బుక్‌ట్రస్ట్ : 1-9-286/3, విద్యానగర్; హైదరాబాద్ - 500 044

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలోనూ లభ్యం.

నిర్మాణవ్యయం గురించి తెలుగు వారిని హెచ్చరించే నేర్పు- 'బాల'కే చెల్లు.

పిల్లలను అలరించే అపురూపమైన పాటలు, పద్యాలు, గేయాలు- పాతవీ, కొత్తవీ ఎన్నో ఉన్న ఈ సంపుటిలోని భాష పిల్లలు తమకు తామే చదివి అర్థం చేసుకునేందుకు అనువుగా ఉంటుంది. పాత కథలు (బోడి పిచ్చుక), వివిధదేశాల జానపద కథలు (వీటిలో చైనా కథ పూర్తి లడ్డూ- అరలడ్డూ తలచుకున్నప్పుడల్లా నవ్వు పుట్టిస్తుంది), పురాణ కథలు (రెండు పండ్ల కథ), సామెత కథలు (గాలీవానా వస్తే కథే లేదు), నిజంగా జరిగిన కథలు (ఫస్టుకోసం ప్రాకులాట, నీ దస్తూరి)- బాలలకు మరువలేని తాయిలాలు. కిమ్మీరుడి కథను స్వార్థం పుట్టుకతో ముడిపెట్టడం ఆలోచనాత్మకం. ఇక కొత్తకథల్లో- చమత్కారం (లలన అంటే, నా మాట నమ్మితారా), ప్రబోధం (నిప్పు గీతల్లో, దొరబుద్ధి), సందేశం (నమిలిమింగిన కథలు, తాతయ్యతీర్పు), మనోవిశ్లేషణ (నీతినిమింగిన చపాతీ), సామాజిక స్పృహ (భరతపక్షి, పిట్టల చెరువు, బీదా గొప్పా, ఎవరికి దణ్ణం పెట్టాలి, దసరా మాల, కిరీటంలేని రాజెవరు) పుష్కలంగా ఉన్నాయి. గొల్ల పిల్ల, పేదవాళ్ళ పిల్లలు, ఎన్నికలు ఎన్నికలు- ఈ సంపుటికి ప్రత్యేకతనిచ్చిన కథలు. 1954లో ఈ సమీక్షకుడు పాఠశాలలో వ్రాసి ప్రథమ బహుమతి గెల్చుకున్న 'నవ్వులోని అంతరార్థం' ఇతివృత్తం 1955 మార్చి సంచికలోని 'దాగనేరని దొంగతనం'తో పోలి ఉండడం- 'బాల' సమకాలీన బాలల ఆలోచనలకు దర్పణమని నిరూపిస్తుంది. 'ఆహా ఎంతపని జరిగింది'ని అనువాద కథగా పేర్కొనడం అప్పటి 'బాల' రచయితల నిజాయితీకి నిదర్శనం.

ఈ సంపుటికి వడ్డాది పాపయ్య, మునిమాణిక్యం, భానుమతీ రామకృష్ణ, కె. సభా, నండూరి రామమోహనరావు, వేదుల మీనాక్షీదేవి, తాపీ ధర్మారావు, మసూనా వంటి లబ్ధప్రతిష్ఠులెందరో













సంపాదకుడు :
న్యాయపతి రాఘవరావు బి.ఎ.

సహాయ సంపాదకురాలు :
న్యాయపతి కామేశ్వరి, బి.ఎ.ఎల్.టి.



**'BALA'** CHILDREN'S ILLUSTRATED MONTHLY.

సంపుటి 2 ] మార్చి 1947 [ సంచిక 8.

పుష్టినిచ్చారు. బుజ్జాయి, ముళ్ళపూడి వెంకటరమణ, బాపు, సత్యమూర్తి, లవణం, చాగంటి తులసి, కె. సభా, సవుంరం, బాసాని సుదర్శన రెడ్డి, యద్దనపూడి సులోచనారాణి, మాధవరపు కృష్ణ వంటి నేటి ప్రముఖుల మూలం ఈ సంపుటిలో తొంగి చూస్తుంది.

స్థలాభావం చేత ఇక్కడ ప్రస్తావించ బడని ఇంకా ఎన్నో మంచి రచనలీ సంపుటిలో ఉన్నాయి. ఐతే స్థలాభావం చేత ఈ సంపుటిలోనే స్థానం సంపాదించుకోలేకపోయిన చలిగాడు (గేయం), అడ్డులేదు, మొండిగురువు-బండశిష్యులు (నాటికలు), రక్త కణాలు (విజ్ఞానం), ఫిర్ అంటే తుర్, మిల్లి గరిటె (కథలు)- వగైరా ఎన్నో గొప్ప రచనలున్నాయి. అలాంటివి 'రచన' పత్రిక ద్వారా అందజేస్తామన్న సంచాలకుడు శాయి వాగ్దానం ఈ సంపుటిలోని రచనలంత విలువైనది.

అప్పట్లో 'బాల' చదివితే- సభ్యులు కాని మాబోంట్లకు 'బాలానంద సంఘం' వివరాలు విసుగనిపించేవి. ఇప్పుడు 'బాల' చదివితే- కేవలం పిల్లలే లక్ష్యం కావడం ఈ సంపుటిలోని కొన్ని రచనల నాణ్యతను తగ్గించిందనిపించింది.

పిల్లలకోసం కలకాలం మనగలిగే 'బాల' తరహా పత్రికను నడపాలనుకునేవారు గమనించాల్సిన విషయాలివి. అటువంటి వారికి ప్రేరణగానూ, అధ్యయన గ్రంథం గానూ మనగల ఈ బృహత్ప్రయత్నాన్ని కించిత్కాలంలో సాధించిన వాహినీ బుక్ ట్రస్ట్ అభినందనీయం.

ప్రయత్నమెంత గొప్పదైనా చిరు లోపాలు తప్పవు. అక్కడక్కడ అచ్చు తప్పులున్నాయి- అవి పాఠకులను ఇబ్బంది పెట్టవు. 'ళ్ళ' ను 'ళ్ల' గా వ్రాసారు - అప్పటి అచ్చు కూర్పు సమస్యేమో తెలియదు. ద్రౌపది ఫిలిం రివ్యూ మిగతా రచనలకు భిన్నంగా పెద్దలస్థాయిలో ఉంది. 799 పేజీలో గేయం, 1214 పేజీలో లటుకు-చిటుకు అసంపూర్తి రచనలు. కొన్ని చిక్కు ప్రశ్నలకు జవాబులు లేవు. ఇక 'తలుపుతియ్ తలుపుతియ్' (అలాంటిదే 'నేను లోపలకు రావద్దూ'), 'ముష్టివాడు' (అలాంటిదే 'గోడమీద రాజు'), 'అట్టు న్నరకు జుట్టున్నర' (అలాంటిదే 'బోడి పిచ్చుక') కథలు వేసాక- వాటితో సామ్యమున్న కథలను తప్పించి వేరే కథలకు స్థానమివ్వాల్సిందనిపించింది. ఏది ఏమైనా పాతతరం పత్రికలను కొత్త తరానికందించాలనే వినూత్నభావం, అందుకీ విహంగవీక్షణ సంపుటి పెట్టిన ఒరవడి అభిలషణీయం, అనుసరణీయం, అభినందనీయం.

'బాల' స్రష్టలు కారణజన్ములు. 'బాల' పునఃస్రష్టలు మహనీయులు. అప్పుడూ ఇప్పుడూ 'బాల' పాఠకులు ధన్యులు. బాల్యమెరుగని నేటి బాలల కోసం 'బాల'ను పునఃప్రతిష్ఠించగల కారణజన్ములు పుట్టినా పుట్టకున్నా- ఈ విహంగ వీక్షణ సంపుటి లోకమెరిగిన 'బాల'గా కలకాలం మనగల్గుతుందన డంలో సందేహం లేదు.

వసుంధర

మీ ఊళ్లో
దొరకడం లేదా?
తరణోపాయం?
చందాదారులుగా
చేరడమే!

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Graphics, 1-8-540/2l, Chikkadpally, Hyderabad - 500 020.



వాహిని బుక్ ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly







# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)   న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (గుమ్మలూరు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొద్దుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాల్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాబి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

Abroad: US $70 *(Including packing and forwarding charges by Air Mail)*

Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500




























బాపు బొమ్మల కథలు : బాపు-రమణ:
1/4 డెమీ: 464 పేజీలు : వెల. రు. 495/- US $ 60 మాత్రమే!
పుస్తకం ఖరీదు డిడి/యం.ఓ. ద్వారా పంపిన వారికి,
ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపగలము.

వాహిని బుక్ ట్రస్ట్

DD to be drawn in favour of "VAHINI BOOK TRUST"
payable at "HYDERABAD" and sent to :